క్లుప్తంగా

డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మందులు విక్రయించొద్దు

నల్లగొండ క్రైం: డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మత్తు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు ఎస్పీ రాములునాయక్ హెచ్చరించారు. సోమవారం నల్లగొండలోని డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మెడికల్ షాప్‌ల యజమానులు నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించేందుకు లైసెన్స్ ఉండాలన్నారు. మత్తుమందులు విక్రయిస్తున్న వారి సమాచారం తెలిసిన వారు 8712670266 ఫోన్‌నంబర్‌కు సమాచారం అందజేయాలని.. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్, పరమాత్మ, గోవింద్ పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో సేవలందించాలి

నకిరేకల్: భవిత సెంటర్లకు వస్తున్న దివ్యాంగులకు మానవతా దృక్పథంతో సేవలందించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి వీరయ్య పేర్కొన్నారు. నకిరేకల్‌లోని భవిత కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య, వైకల్య సమస్య లున్నవారు మానసికంగా ఆవేదన చెందొద్దన్నారు. ప్రభుత్వం వీరికోసం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఆయన వెంట ఎంఈఓ మేకల నాగయ్య, ఉపాధ్యాయులు సల్లోజు శ్రీనివాస్, సబిత, సునీత, ఎమ్మార్సీ ఆపరేటర్ శ్యాం ఉన్నారు.

డీపీఆర్‌ను వెంటనే అమలు చేయాలి

మునుగోడు, చండూరు(గట్టుప్పల్): డిండి ఎత్తిపోతల పథకం పూర్తిచేసేందుకు ప్రభుత్వం వెంటనే డీపీఆర్‌ను అమలుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తిచేయాలని కోరుతూ ఈనెల 9న నల్లగొండలో నిర్వహించే సదస్సు కరపత్రాలను సోమవారం మునుగోడు, గట్టుప్పల్ మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో ఆ పార్టీ ఆయా మండలాల కార్యదర్శులు మిర్యాల భరత్ కుమార్, కర్నాటి మల్లేశం, నాయకులు యసరాని శ్రీను, వేలముల లింగస్వామి, ఎట్టయ్య, అంజయ్య, కర్నాటి సుధాకర్, కకునూరి నాగేష్, అచ్చిన శ్రీనివాస్, టేకుమెట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ డిక్లరేషన్ హామీని నెరవేర్చాలి

నల్లగొండ రూరల్: ఎస్సీ డిక్లరేషన్ హామీని నెరవేర్చాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మణికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్‌ఐ గౌస్‌కు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాంబయ్య, అనిల్‌కుమార్, శంకర్, ముత్యాల్‌రావు, నర్సింహ, మహేష్, సుధాకర్, శ్రీకాంత్, కిరణ్, శ్రీనివాస్, శాంతి, విజయ్, రాజశేఖర్, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

శాలిగౌరారం: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి న్యాయం చేయాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశం అన్నారు. శాలిగౌరారం: మండలం పెర్కకొండారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదులో ఆయన మాట్లాఆరు. కార్యక్రమంలో ఆసంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు సైదులు, మహేశ్వర్, యాదగిరి, వెంకటయ్య, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి వీడ్కోలు సన్మానం

నకిరేకల్: నకిరేకల్ ఎస్‌ఐగా పనిచేస్తున్న సుధీర్ కుమార్ మిర్యాలగూడకు బదిలీ అయ్యారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ గోపి కృష్ణ, సిబ్బంది మదుకర్, వెంకటేశ్వర్లు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

మర్రిగూడ: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మర్రిగూడ, కొండూరు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం శ్రీనివాస్ అందచేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ సర్పంచ్ మాస నీలిమా చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పల్లె మల్లేష్ పాల్గొన్నారు.

పాపన్న జయంతిని జయప్రదం చేయాలి

మర్రిగూడ: తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని జైగౌడ సంఘం నాయకులు కోరారు. హైదరాబాద్లో జరిగిన జయంతి పోస్టర్‌ను సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జైగౌడ సంఘం నేతలు మునుకుంట్ల శ్రీనివాస్‌గౌడ్, బొమ్మగాని శంకర్‌గౌడ్, కట్కూరి వెంకటరమణ, కేశవుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పచ్చదనాన్ని పెంచాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- అంతటా 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమం ప్రారంభం
- పలుచోట్ల పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు


నకిరేకల్ : జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్: వాతావరణ సమతుల్యానికి విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. మున్సిపల్ కమిషనర్ బాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, నియోజకవర్గ, మండల ప్రత్యేకాధికారులు కోటేశ్వరరావు, కృష్ణ, తహసీల్దార్ జమురుద్దీన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ నాగయ్య, హెచ్‌ఎం రాములు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

నల్లగొండ టూటౌన్: పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉంటామని, ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహించిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీఓ రవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

తిప్పర్తి: గ్రామాల్లో ప్రజలంతా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పచ్చదనం మొక్కలు నాటాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం తిప్పర్తి మండలం సిలార్‌మియాగూడెం ప్రాథమిక పాఠశాలలో నల్లగొండ ఆర్డీఓ రవితో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తిప్పర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం–పచ్చదనంపై డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దస్రూనాయక్, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్‌బాబు, ఎంపీఓ జానయ్య, కార్యదర్శులు నర్సింహస్వామి, అరవింద్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ టూటౌన్: మాట్లాడుతున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

కొండాపురంలో ర్యాలీ

చండూరు: స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం చండూరు మండలం కొండాపురం గ్రామంలో ఎంపీయూపీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భూతం ముత్యాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాండురంగం, ఉపాధ్యాయులు భగవంత్‌రెడ్డి, ముత్యాలు, స్థానికులు దాస్, భిక్షమయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు అన్నారు. కట్టంగూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో సోమవారం నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, హెచ్‌ఎం అంబటి అంజయ్య, ఏపీఎం సైదులు, ఫారెస్ట్ అధికారి మల్లారెడ్డి. అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, జీపీ సెక్రటరీ వడ్లకొండ అశోక్ ఉపాధి సిబ్బంది ఉన్నారు.

నాంపల్లి: నాంపల్లి మండల వ్యాప్తంగా సోమవారం స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌వాస్, ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి, ఎంపీఓ ఝాన్సీ, హెచ్‌ఎం అజయ్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.


నకిరేకల్ : తాటికల్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిట్యాల: మండలంలోని పలు గ్రామాలోని నిర్వహించిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రవణ్‌కుమార్, ఎంపీడీఓ జయలక్ష్మి, ఎంపీఓ సత్యనారాయణ, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం అధికారులు స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.నాగేశ్వరావు, తహసీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాటికల్‌లో మానవహారం

నకిరేకల్: పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా భావించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని నకిరేకల్ మండలంలోని తాటికల్ గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ఎండీ అతహర్ పర్వేజ్ కోరారు. సోమవారం స్థానిక పాఠశాల విద్యార్థులు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం గ్రామ కూడలిలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ప్రజ్ఞాపురం వెంకన్న, ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్‌రెడ్డి, లొట్లపల్లి కోటయ్య, పంచాయతీ కార్యదర్శి రవీంద్రాచారి, ఆశా వర్కర్లు శోభ, రజనీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే సామేల్


జాలోనిగూడెంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలంలో సోమవారం ఆయన పర్యటించారు. మొదటగా మండలానికి సాగునీరు అందించే అసిఫ్‌నహర్ కాలువ అభివృద్ధి పనులను నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లి చెరువు వద్ద పరిశీలించారు. అనంతరం జాలోనిగూడెం గ్రామంలో 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కను నాటారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావు, ఇన్‌చార్జి తహసీల్దార్ ఎం.డి.సత్తార్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నాయకులు అన్నెబోయిన సుధాకర్, షేక్ ఇంతియాజ్, పాదూరి శంకర్‌రెడ్డి, చాడ సురేశ్‌రెడ్డి, గోదల నరేందర్‌రెడ్డి, దండ అశోక్‌రెడ్డి, సోముల జనార్దన్, బండపల్లి కొమరయ్య, చింత ధనుంజయ్య, నరిగె నర్సింహ, సురేందర్‌రెడ్డి, దేవేందర్, శ్రీను, రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే వీరేశం


చందుపట్లలో బోదకాలు బాధితులకు బకెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్: గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో సోమవారం స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బోదకాలు బాధితులకు మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు కోటేశ్వరరావు, కృష్ణ, జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ అత్తార్ పర్వేద్, మండల వైద్యాధికారి యోగస్వీ, హెచ్‌ఈఓ రవి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. వంటలు బాగలేకపోవడంతో వంటచేసేవారిని మార్చాలని ఆదేశించారు. మెనూలో భాగంగా సోమవారం ఇచ్చే అరటి పండ్లు, కోడి గుడ్లు పెట్టడం లేదని విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఎందుకు పెట్టలేదని సిబ్బందిపై అసహనం వ్యక్తంచేశారు.

పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ


చెక్కును అందజేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం: ఉద్యోగ బాధ్యతల్లో ఉంటూ మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. నల్లగొండ పోలీస్ శాఖలో ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల హెడ్‌కానిస్టేబల్ రతన్‌లాల్ మృతి చెందాడు. దీంతో పోలీస్ భద్రత స్కీం కింద మంజూరైన రూ.7.85లక్షల చెక్కును మృతుడి కుమారుడు రాజ్‌కుమార్‌కు సోమవారం తన కార్యాలయంలో ఎస్పీ అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సబిత, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ములకు ఏఈఈ ఉద్యోగాలు


లోకేష్


తరుణ్

నల్లగొండ రూరల్: ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. మోతె మండలం నామారం గ్రామానికి చెందిన పాలకూరి బుచ్చయ్య–మంగమ్మ దంపతుల పెద్ద కుమారుడు లోకేష్‌గౌడ్, చిన్న కుమారుడు తరుణ్‌గౌడ్ ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) ఫలితాల్లో ఉద్యోగాలు పొందారు. లోకేష్ ఏఈకి అర్హత పొందగా, తరుణ్ ఇరిగేషన్ విభాగంలో ఏఈఈ ఉద్యోగం సాధించాడు. నల్లగొండలోని చర్లపల్లిలోని ఓసీటీఎల్ కాలనీలో 2003 నుంచి స్థిర నివాసం ఉంటున్నారు. బుచ్చయ్య ఓసీటీఎల్‌లో 20 ఏళ్లుగా పని చేశారు. ప్రస్తుతం మిషన్ భగీరథలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారు. ఇద్దరు కుమారులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పును పునఃసమీక్షించాలి


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న మాల మహానాడు సభ్యులు

రామగిరి(నల్లగొండ): ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్షించాలని మాల మహానాడు జాతీయ నాయకుడు రాళ్లపల్లి రవి అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలో కలెక్టర్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో రేఖల సైదులు, చింతపల్లి లింగమయ్య, అద్దంకి రవీందర్, చింతపల్లి బాలకృష్ణ, తెలగమల యాదగిరి, చలిచీమల యాదగిరి, పెరుమల్ల ప్రమోద్, మేడిపల్లి లక్ష్మణ్, బూతం అర్జున్, శంకరయ్య, గండమల్ల శ్రీను, వల్కి వెంకన్న, శ్రీను, సైదులు, నరసయ్య, విజయ్, సురేష్, నరేష్, సైదులు, నరసింహ, బొల్లు సైదులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు

నకిరేకల్ : బీజేపీ పాలనతో దేశంలో మహిళలకు రక్షణ కరువైందని పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.అనసూయ అన్నారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో సోమవారం జరిగిన ప్రగతిశీలి మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) జిల్లా 7వ మహసభలో ఆమె మాట్లాడారు. మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలు పెరగడం దారుణమన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో స్త్రీ, పురుషులకు సమన్యాయం పాటించాలన్నారు. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయమని చెబుతూనే.. వారిపట్ల వివక్ష ప్రదర్శించడం అన్యాయమన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు బూరుగు లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన ఈసభలో హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి, సంఘం జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, ప్రతినిధులు చైతన్య, మామిడోజు నాగలక్ష్మి, ప్రమీల, సువర్ణ, రజిత, సువార్త, రమాదేవి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

• పూర్వ విద్యార్థుల సమ్మేళనం


మర్రిగూడ మండలం యరగండ్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 2002- 03 బ్యాంచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం మాల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. - మర్రిగూడ

మునుగోడును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి


మునుగోడులో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మునుగోడు: మునుగోడును అన్నిరంగాల్లో అభివృద్ధిపరిచి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడులోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి నల్లగొండ రోడ్డు వంతెన వరకు నాలుగులేన్ల రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, 33 కేవీ నూతన సబ్‌స్టేషన్, మునుగోడు–నాంపల్లి రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నాలుగులేన్ల రోడ్డు విస్తరణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.

అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

అనంతరం ఎమ్మెల్యే మునుగోడులోని పలు కాలనీల్లో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాల్వలను పరిశీలించారు. ప్రజలు నివాసముండే ప్రదేశాల్లో మురుగు నీటి నిల్వలు, కంప చెట్లు ఉండడం.. వాటిల్లో పందులు సంచరించడం పట్ల పంచాయతీ కార్యదర్శితో పాటు ఎంపీడీఓలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో వారం రోజుల్లో వచ్చి పరిశీలిస్తానని, అప్పటిలోగా గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని లేదంటే సహించబోనన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీపీఓ మురళి, పంచాయితీరాజ్ డీ.ఈ నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, నాయకులు జాల వెంకన్న యాదవ్, మిర్యాల వెంకన్న, జాజుల అంజయ్య గౌడ్, పాల్వాయి జితెందర్ రెడ్డి, తాటికొండ సైదులు, బూడిద లింగయ్య యాదవ్, రత్నాచారి, పందుల భాస్కర్, ఎండీ అన్వర్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, బండా పురుషోత్తం రెడ్డి, సాగర్ల లింగస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పంచాయతీ రాజ్ సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. బెల్టు షాపులు నిర్వహిస్తే పోలీసులకు సమచారం అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీపీఓ మురళి, పంచాయతీరాజ్ డీఈ నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ పూజ ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

నాంపల్లి, మర్రిగూడ: నాంపల్లి మండలం తిరుమలగిరి, చిట్టంపహాడ్, రేఖ్యతండా, ముష్టిపల్లితోపాటు మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లిల్లో మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, మర్రిగూడ విద్యుత్ ఏఈ రాజేష్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని పేర్కొన్నారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి


చిట్యాల తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ నారాయణరెడ్డి

చిట్యాల: ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన చిట్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధరణి పెండింగ్ ఫైళ్ల త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ క్రమంలో తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చిన పెద్దకాపర్తి గ్రామానికి చెందిన రైతు కిష్టయ్య, వెలిమినేడు గ్రామానికి చెందిన మురళితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఆయనవెంట తహసీల్దార్ కృష్ణనాయక్, డీటీ విజయ తదితరులు ఉన్నారు.

పశువైద్యశాలకు తాళం

చిట్యాల ప్రభుత్వ పశువైద్యశాలకు సోమవారం తాళం వేసి ఉంది. ఈ ఆస్పత్రికి ఇటీవల ఒక డాక్టర్‌తో పాటు వెటర్నరీ అసిస్టెంట్, అటెండర్ బదిలీపై వచ్చారు. కానీ కలెక్టర్ చిట్యాల పర్యటనలో ఉండగానే ఉదయం 11 గంటల సమయంలో ఎవరూ విధుల్లో లేకుండా ఆస్పత్రికి తాళం వేసి వెళ్లడం గమనార్హం. ఈ విషయంపై వివరణ కోసం పశువుల డాక్టర్ అభినవ్‌ను సెల్‌ఫోన్‌లో సంప్రదించేందుకుగాను ప్రయత్నిస్తే అందుబాటులోకి రాలేదు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి: ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నార్కట్‌పల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని రేషన్ కార్డులతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. రూ.లక్షలోపు రుణమాఫీ వందకు 30శాతం మంది రైతులకే అయ్యిందని మిగతా 70శాతం మందికి వివిధ సాకులు చూపుతూ చేయకపోవడం సరికాదన్నారు. జిల్లా మంత్రులు అధిక నిధులు తెచ్చి పెండింగ్‌లో ఉన్న ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాలువతో పాటు అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, బ్రాహ్మణవెల్లెంల, ఉదయ సముద్రం ప్రాజెక్టుకు సంబంధించి కాలువ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, దుబ్బాక శ్రీధర్, బాలకృష్ణ, యానాల అశోక్‌రెడ్డి, కొండూరు శంకర్, నడింపల్లి నరేష్, మట్టిపల్లి రాజు, వెంకట్ పాల్గొన్నారు.

చెరువులు నింపేందుకు ప్రభుత్వం చర్యలు


పనులు ప్రారంభిస్తున్న మోహన్‌రెడ్డి

నల్లగొండ రూరల్: ఏఎంఆర్‌పీ ద్వారా చెరువులు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ చైర్మన్ రమేష్ అన్నారు. సోమవారం వారు నల్లగొండ మండలం సూరారంలో డీ–40 కాల్వలో పూడిక తీత పనులను ప్రారంభించి మాట్లాడారు. డీ–40 డిస్ట్రిబ్యూటరీ మెయిన్ కెనాల్‌తో పాటు మైనర్ కాల్వలో కంపచెట్లు, పూడిక తొలగించి నేరుగా చెరువులు నింపుతామన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ సహకారంతో కాల్వలో పూడిక తీస్తున్నట్లు తెలిపారు. డీ–39 కాల్వలోనూ పూడిక తీసి దానిపరిధిలో ఉన్న చెరువులు నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంకు ధనలక్ష్మి, యాదగిరి, సతీష్, మోహన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నరేష్, పురుషోత్తమ్, ప్రవీణ్, లింగయ్య, అంజి, సోమిరెడ్డి, భిక్షమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రైతు రుణమాఫీ ప్రక్రియలో నిర్లక్ష్యం చేయొద్దు

నల్లగొండ రూరల్: రైతుకు రుణమాఫీ చేయడంలో నిర్లక్ష్యం చేయొద్దని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇండియన్ బ్యాంకు , కెనరా బ్యాంకు అధికారులపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం నల్లగొండలో డీఆర్‌ఓ రాజ్యలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోగరి అనిల్, ఉపాధ్యక్షుడు నాగరాజుగౌడ్, శ్రీకాంత్, వెంకన్న, సురేందర్, సైదులు, లింగయ్య, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

చిట్యాల: మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం ఆ గ్రామస్తులు స్థానికంగా సంతకాల సేకరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ వితరణ

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రానికి నాతి లక్ష్మీనరసింహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నాతి శ్రీనివాసులు సోమవారం రూ40 వేల విలువైన గ్రూప్స్ –1 ,2 స్టడీ మెటీరియల్ డీఎస్పీ బైరు భాస్కర్‌గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రం సిబ్బంది.. ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో అక్కెనపల్లి మీనయ్య, ఫౌండేషన్ సభ్యులు నాతి స్వామి, నాతి గణేష్ పుచ్చకాయల నర్సిరెడ్డి, భూపతి వెంకటేశ్వర్లు, మల్లం మహేష్ పాల్గొన్నారు.

డాన్‌బోస్కో కాలేజీ వద్ద బస్ ఆపాలి

నల్లగొండ: డాన్‌బోస్కో జూనియర్ కళాశాల స్టేజీ వద్ద ప్రభుత్వ గిరిజన బాలుర హాస్టల్ విద్యార్థులకు బస్‌లు ఆపాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ కోరారు. ఈ మేరకు సోమవారం నల్లగొండ బస్‌డిపోలో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కమ్మంపాటి శంకర్, హర్షవర్ధన్, యశ్వంత్, వీరన్ననాయక్, మదు, శంకర్, వెంకట్, పవన్‌లు ఉన్నారు.

దళిత మహిళను అవమానించడం తగదు

నల్లగొండ టౌన్ : దళిత మహిళను అవమానించిన పోలీసులను డిస్మిస్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంగారం దొంగతనం నెపంతో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ పేరుతో విచారించి వివస్త్రను చేసి అవమానించారన్నారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో కొండేటి శ్రీను, బొల్లు రవీందర్, దండు రవి పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ చేయూత

మర్రిగూడ: మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో 51 మంది విద్యారర్థులకు సోమవారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, బ్యాగ్‌లు, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉదావత్ లచ్చిరాం, ఫౌండేషన్ సభ్యులు మహేష్, నరేందర్‌రెడ్డి, ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ, ఉపాధ్యాయులు కొండా శ్రీను పాల్గొన్నారు.